క్లుప్తంగా

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆపన్నహస్తం



మృతుని కుటుంబానికి సాయం అందిస్తున్న వైఎస్సార్ సీపీ అర్తమూరు నాయకులు

మండపేట: మండలంలోని అర్తమూరులో ఇటీవల మృతి చెందిన ఆటో డ్రైవర్, వైఎస్సార్ సీపీ వీరాభిమాని వాసంశెట్టి వెంకటరమణ (ఆటో కొండ) కుటుంబానికి గ్రామంలోని ఆ పార్టీ నాయకులు ఆపన్న హస్తం అందించారు. వారంతా కలసి రూ.30 వేలు సేకరించారు. ఆ మొత్తాన్ని శనివారం మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొలుగూరి విజయభాస్కరరెడ్డి తదితరుల చేతుల మీదుగా ఆటో కొండ కుటుంబానికి అందించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆ కుటుంబానిక ఆర్థిక సాయం చేసిన వారిలో కర్రి వీర్రెడ్డి, చిర్ల జయరామ్ రెడ్డి, గొలుగూరి సందీప్‌రెడ్డి, తేతలి భూపతిరెడ్డి, చిర్ల శ్రీరామ్‌రెడ్డి, గొలుగూరి శ్రీనివాస్‌రెడ్డి, కొవ్వూరి నాగిరెడ్డి, తేతలి సాయిబాబారెడ్డి, కొవ్వూరి వీరారెడ్డి, సత్తి సత్యనారాయణరెడ్డి, కర్రి బుల్లిస్వామి రెడ్డి, నల్లమిల్లి రామచంద్రారెడ్డి ఉన్నారు.

ఉపాధి కూలీల మద్దతు కూడగట్టిన శెట్టిబలిజ నాయకులు



మాలపాడులో వైఎస్సార్ సీపీకి ఉపాధి కూలీల మద్దతు కూడగడుతున్న శెట్టిబలిజ సంఘ నాయకులు

రామచంద్రపురం రూరల్: వైఎస్సార్ సీపీకి రానున్న ఎన్నికల్లో ఓట్లు వేయించేలా కృషి చేస్తున్న శెట్టిబలిజ సంఘ నాయకులు కట్టా సూర్యనారాయణ, నరాల ఏడుకొండలు, ఇళ్ల సూర్యనారాయణ, కొప్పిశెట్టి ఏడుకొండలు శుక్రవారం రాత్రి యనమదలలో పర్యటించి ప్రచారం నిర్వహించారు. శనివారం ఉదయం మాలపాడులో పనుల్లో నిమగ్నమైన ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వైఎస్సార్ సీపీకి వారి మద్దతు కూడగట్టారు. పేదలు గతంలో జరిగిన విధంగా ఇళ్ల వద్దకు వచ్చి అప్పులు ఇచ్చి అక్రమ వడ్డీలు వసూలు చేసే వారి బారి నుంచి కాపాడి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతీ ఇంటికి ఆర్థిక ఆసరా కల్పిస్తున్నారని ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే మరింత అండగా ఉంటారని వారికి భరోసా ఇచ్చారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా పిల్లి సూర్యప్రకాశ్‌ను, ఎంపీగా రాపాక వరప్రసాద్‌లను గెలిపించాలని కోరారు.

తాతపూడిలో ఎన్నికల ప్రచారం

కపిలేశ్వరపురం: వైఎస్సార్ సీపీ మండపేట నియోజకవర్గ శెట్టిబలిజ నాయకులు మండలంలోని తాతపూడి గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులును గెలిపించాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థించారు. సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాల్సిన ప్రాధాన్యతను ఓటర్లుకు వివరించారు. కార్యక్రమంలో శీలం గోవిందు, ఎంపీటీసీ సభ్యురాలు జుత్తుగ వెంకటలక్ష్మి, మేడిశెట్టి దుర్గారావు, కొప్పిశెట్టి శ్రీనివాస్, జుత్తుగ సూరిబాబు, శ్రీనివాస్, వాసంశెట్టి వాసు, మేడిశెట్టి గోవిందు, మట్టపర్తి పాల్‌రాజు, వాసంశెట్టి సాయిబాబు, గుత్తుల సురేష్, పిల్లి గణేశ్వరరావు, యాండ్ర ప్రభాకరరావు పాల్గొన్నారు.

నేడు మండపేటలో ఎస్సీ, ఎస్టీల ఆత్మీయ సమ్మేళనం

మండపేట: వైఎస్సార్ సీపీ మండపేట ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తోట త్రిమూర్తులుకు మద్దతుగా ఆదివారం మండపేటలో నిర్వహించే ఎస్సీ, ఎస్టీల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఏఎంసీ చైర్మన్ నక్కా సింహాచలం, ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, మండపేట కౌన్సిలర్లు మండపల్లి రవికుమార్, సవరపు సతీష్‌కుమార్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పలివెల సుధాకర్, ఎస్సీ నాయకులు సన్నాల ధనరాజు, కోనాల చంద్రబోస్ కోరారు. మండపేటలో శనివారం వారంతా మీడియాతో మాట్లాడారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు మెయిన్ రోడ్డులోని సూర్యా కన్వెన్షన్ హాల్లో ఈ ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని 42 గ్రామాల ఎస్సీ, ఎస్టీలందరూ తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మీడియా సమావేశంలో ఉండ్రాజవరపు అర్జున్, పెనుముచ్చి సుకుమార్, మల్లిపూడి శివకుమార్, కొడమంచిలి భాస్కరరావు, సమతం పాపారావు, తాతపూడి రాజేష్ శర్మ, మడికి ఆనందరావు, తాతపూడి సురేష్, మండపల్లి సుధాకరరావు, బూర చిన్న, మండపల్లి వేణు, దార్ల అబ్రహం పాల్గొన్నారు.

విజ్ఞాన సముపార్జనే ధ్యేయం

- విద్యార్థులకు ఈ నెల 29 నుంచి వేసవి విజ్ఞాన శిబిరాలు ప్రారంభం
- జిల్లా గ్రంథాలయ సంస్థ పర్యవేక్షణ
- క్షేత్ర స్థాయి గ్రంథాలయాల్లో ఏర్పాట్లు పూర్తి
- రెండు నియోజకవర్గాల్లో 11 గ్రంథాలయాలు



మండపేట గ్రంథాలయంలో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు (ఫైల్)

కపిలేశ్వరపురం: విద్యా సంవత్సరం ముగిసింది. ఈ నెల 24 నుంచి పాఠశాలల పిల్లలు ఇంటి పట్టునే ఉంటున్నారు. ఉంటాన్నారు సరే .. ఉండి ఏం చేస్తారన్నదే ప్రశ్న. ఖాళీగా ఉన్న బుర్ర దెయ్యాల కోట అనే సామెత ఉంది. మనిషి శరీరం విశ్రాంతిలో ఉన్నప్పటికీ మస్తిష్కం మాత్రం ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉంటుంది. ఆ మస్తిష్కానికి పని చెబితే మేధో సంపత్తి సాధన సాధ్యపడుతుంది. వేసవి సెలవుల్లో విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలను నిర్వహిస్తోంది. ఈ నెల 29 నుంచి జూన్ 7 వరకూ శిబిరాలు కొనసాగనున్న నేపథ్యంలో ఈ కథనం...

విజ్ఞాన శిబిరాల నిర్వహణ ఇలా...

గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు ఈ నెల 29 నుంచి జూన్ 7న పాఠశాలలు తెరిచే వరకూ 40 రోజుల పాటు కొనసాగుతాయి. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఆదేశాలపై నిర్వహించే శిబిరాలను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు పర్యవేక్షించనున్నారు. 6 నుంచి 10 తరగతి విద్యార్థులపై దృష్టిసారిస్తున్నారు. పఠనం, సరదా అనే రెండు కాన్సెప్టులతో నిర్వహించే శిబిరంలో పుస్తకాలను చదివించడం, కథలు చెప్పించడం, ప్రముఖులతో అవగాహన సదస్సులు నిర్వహించడం, చెస్, క్యారెమ్స్ తదితర ఆటలపై అవగాహన కల్పించడం చేస్తారు. జీవితంలో విజయం సాధించి స్ఫూర్తిదాయకంగా నిలిచిన ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులు, సామాజిక రంగంలో రాణించినవారి జీవిత చరిత్ర పుస్తకాలను అందుబాటులో ఉంచారు. ఆంగ్లభాషను నేర్పుతారు. కథలు వినడం, పుస్తకాన్ని చదవడం, కథలు చెప్పడం, ఇంగ్లిష్ భాష, డ్రాయింగ్, పెయింటింగ్ నేర్చుకోవడం, డ్యాన్స్, చెస్ ఇతర గేమ్స్‌లో తర్ఫీదు పొందడమూ చేయనున్నారు.

రెండు నియోజకవర్గాల్లో గ్రంథాలయాలు ఇలా...

మండలం	గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో
మండపేట అర్బన్	గ్రేడ్-3 – 01
రాయవరం	గ్రేడ్-3 – 02
కపిలేశ్వరపురం	గ్రేడ్-3 – 02
రామచంద్రపురం	గ్రేడ్-1 – 01
రామచంద్రపురం రూరల్	గ్రేడ్-3 – 02
కె.గంగవరం	గ్రేడ్-3 – 02
కాజులూరు	గ్రేడ్-1 – 01

మొత్తం : గ్రేడ్-1 గ్రంథాలయాలు రెండు, గ్రేడ్-3 గ్రంథాలయాలు తొమ్మిది

విజయవంతానికి కృషి



పాఠకుల విజ్ఞాన సముపార్జనే ధ్యేయంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న వేసవి శిబిరాలను ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితర ప్రజల సమన్వయంతో విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నాం. వేసవి సెలవులను విద్యార్థులచే సద్వినియోగం చేసుకునేలా వేసవి విజ్ఞాన శిబిరాలు దోహదపడతాయి.

– దానేటి శివకుమారి, గ్రంథాలయాధికారి, కపిలేశ్వరపురం

టెన్త్ టాప్ ర్యాంకర్‌కు తోట సత్కారం



విద్యార్థి ఇబ్రహీంను అభినందిస్తున్న తోట త్రిమూర్తులు

మండపేట: ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 593 మార్కులతో రాష్ట్రంలోనే నాల్గవ ర్యాంకు సాధించిన ఎండీ ఇబ్రహీంను ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ప్రశంసించారు. మరింత శ్రద్ధగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆశీర్వదించి, శాలువాతో సత్కరించారు. పట్టణంలోని విజయలక్ష్మీ నగర్ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో యువనేత తోట పృథ్వీ రాజ్, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ రబ్బానీ, విద్యార్థి తండ్రి గౌస్ మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

30న కపిలేశ్వరపురం మండల పరిషత్ సమావేశం

కపిలేశ్వరపురం: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 30వ తేదీ ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ ఏవీవీ ఎస్ఆర్ఎస్ కొండలరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే ఈ సమావేశానికి ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి అధ్యక్షతన వహిస్తారన్నారు.

మేనిఫెస్టో పక్కాగా అమలు చేసిన ఘనత సీఎందే..



సత్యవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్

కె.గంగవరం: గత ఎన్నికల నుంచి ఇప్పటి వరకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను దేశచరిత్రలో పక్కాగా అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. మండలంలోని సత్యవాడలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అమలు చేసే వాగ్దానాలు మాత్రమే మేనిఫెస్టోలో పొందుపరిచి గత ఐదేళ్లుగా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేశారన్నారు. గతంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అమలు కాని వాగ్దానాలు వందల కొలది చేసి ఏది నెరవేర్చలేదన్నారు. అయితే ఎన్నికల నేపథ్యంలో మళ్లీ అమలు కానీ వాగ్దానాలు ఇస్తూ ప్రజలు మోసం చేస్తున్నారని విమర్శించారు. విజ్ఞులైన ఓటర్లు మోస వాగ్దానాలను పక్కన పెట్టి ఇచ్చిన మాటను మడం తిప్పకుండా అమలు చేసిన సీఎం జగన్‌ని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ప్రస్తుతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అదే సంక్షేమాన్ని అమలు చేస్తూ పెంచుతున్న ప్రతి పథకాలు అమలు చేస్తారని ఓటర్లు గమనించాలని కోరారు. రామచంద్రపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పిల్లి సూర్యప్రకాష్, ఎంపీ అభ్యర్థిగా రాపాక వరప్రసాద్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. సత్యవాడలో టీపీడీ, జనసేనకు చెందిన పలువురిని పార్టీ కండువా వేసి ఆయన ఆహ్వానించారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వట్టికూటి రాజశేఖర్, ఎంపీపీ పంపన నాగమణి, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు సలాది అర్జునరావు, పార్టీ నాయకులు వల్లభరెడ్డి చిన్ని, నాగన్న, రాంబాబు, బీసీ నాయకులు పంపన సుబ్బారావు పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఓట్లు అడిగే హక్కు వైఎస్సార్ సీపీకే ఉంది



రాయవరం బస్టాండ్ సెంటర్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న అభ్యర్థి తోట త్రిమూర్తులు

- జగన్‌కు ప్రజలు అండగా నిలవాలి
- ఆ పార్టీ మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు
- రాయవరం, లొల్ల గ్రామాల్లో ప్రచారం

రాయవరం: ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగే నైతిక హక్కు వైఎస్సార్ సీపీకి మాత్రమే ఉందని ఆ పార్టీ మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. శనివారం రాత్రి ఆయన మండలంలోని రాయవరం, లొల్ల, సోమేశ్వరం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. ప్రజా సంక్షేమమే అజెండాగా తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోను రూపొందించారన్నారు. రూ. కొన్ని కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి, అలాగే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. ఈ పరిస్థితుల్లో ఓట్లు అడిగే హక్కు వైఎస్సార్ సీపీకి మాత్రమే ఉందన్నారు.విద్య, వైద్యానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ప్రభుత్వ పాలనను ఇంటి ముంగిటకు తీసుకు వచ్చిన ఘనత సీఎం జగన్‌దే అన్నారు. వచ్చే నెల 13న జరిగే పోలింగ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. అలాగే మండపేట నియోజకవర్గంలో తనను, అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి రాపాక వరప్రసాదరావులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. త్రిమూర్తులు వెంట సర్పంచ్‌లు చంద్రమళ్ల రామకృష్ణ, ఆరిఫ్, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్లు తేతల సుబ్బరామారెడ్డి, చేవా సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు తమలంపూడి గంగాధరరెడ్డి, ఎంపీటీసీలు గంటి రోజా, కాళ్ల అప్పారావు, ఎంపీటీసీ కోఆప్షన్ సభ్యుడు పోలిమాటి సుధాకర్, అధిక సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వేగుళ్లా..ఆ దమ్ము మీకు ఉందా?

వచ్చే నెల 13న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు పంచకుండా పోటీ చేసే దమ్ము టీడీపీ అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావుకు ఉందా? అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు సవాల్ విసిరారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా ప్రజా బలంతో ఎన్నికల్లో గెలిచే దమ్ము, ధైర్యం తనకు ఉందన్నారు. ఇప్పటి వరకూ మండపేట నియోజకవర్గంలో ధనానికి జనానికి మధ్య జరిగిన పోరులో ధనమే గెలిచిందన్నారు. ప్రజా సంక్షేమ పాలనను చవిచూసిన జనం వైఎస్సార్ సీపీకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా ఉందన్నారు.

తోటకు మద్దతుగా కుటుంబీకుల ప్రచారం



మండపేట ఒకటో వార్డులో తోట త్రిమూర్తులు కుమార్తె, కోడలు ఎన్నికల ప్రచారం



పట్టణంలోని 12వ వార్డులో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు పట్టాభిరామయ్యచౌదరి, రాజబాబు తదితరుల ప్రచారం

- మండపేట ఒకటో వార్డులో కుమార్తె, కోడలు..
- 30వ వార్డులో కుమారుడు పృథ్వీరాజ్ ప్రచారం

మండపేట: సార్వత్రిక ఎన్నికల తేదీ సమీపిస్తుండడంతో నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ప్రచారంలో వైఎస్సార్ సీపీ వేగం పెంచింది. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు విజయాన్ని కోరుతూ ఆయన కుమార్తె తోట రమణి కుమారి, కోడలు తోట ప్రత్యూష పట్టణంలోని ఒకటో వార్డు వీరభద్రపురంలో శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. మహిళా కౌన్సిలర్లతో కలిసి వారిద్దరూ ఇంటింటికీ వెళ్లి త్రిమూర్తులును గెలిపించాలని కోరారు. మున్సిపల్ కౌన్సిల్లో విప్ పోతంశెట్టి వరప్రసాద్ వార్డు ప్రజలందరికీ తోట కుటుంబ సభ్యులను పరిచయం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థి తోట త్రిమూర్తులును, అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావులను గెలిపించాలని కోరారు.

12వ వార్డులో పట్టాభి, రాధాకృష్ణ

అలాగే పట్టణంలోని 12వ వార్డులో కౌన్సిలర్ మలసాని సీతామహాలక్ష్మితో కలసి కోనసీమ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణలు తోట త్రిమూర్తులుకు మద్దతుగా ప్రచారం చేశారు. ఇక 30వ వార్డులో పార్టీ యువనేత తోట పృథ్వీరాజ్ ఆ వార్డు కౌన్సిలర్ మారిశెట్టి సత్యనారాయణతో కలిసి రాజీవ్ గృహకల్ప కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి తోట త్రిమూర్తులును ఆశీర్వదించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి తన తండ్రి తోట త్రిమూర్తులును అఖండ మెజారిటీతో గెలిపించాలని పృథ్వీరాజ్ కోరారు. ఆ పార్టీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారాల్లో నాయకులు చోడే శ్రీకృష్ణ, శిరంగు శ్రీనివాస్, యరమాటి వెంకన్నబాబు, అధికారి శ్రీనివాస్, నేమాని శ్రీనివాస్ చౌదరి, గానుగ శ్రీను, సాదనాల శివ, సుంకర శ్రీను, రాజా, సత్యనారాయణ, కొండ, దాసరి నూకరాజు, సీహెచ్ శ్రీను, పేపర్తి సత్యనారాయణ , దొరబాబు, లంక రాము, కౌన్సిలర్లు శెట్టి కల్యాణి, అమలదాసు లక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొప్పిరెడ్డి పద్మావతి, పాలంకి కమల, తటవర్తి పద్మావతి, శెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికే ప్రజలు పట్టం కట్టాలి



పల్లిపాలెంలో ప్రచారం చేస్తున్న రామచంద్రపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్

కాజులూరు: రాష్ట్రంలో పేద ప్రజలందరికీ కుల, మత, పార్టీ, వర్గ విభేదాలు లేకుండా పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిని చేసుకోవాలని రామచంద్రపురం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. శనివారం మండలంలోని పల్లిపాలెంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ తదితరులు ఇంటింటా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో అధిక సంఖ్యలో స్థానికులు మహిళలు ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్‌కు హారతులిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నీ నూరు శాతం అమలు చేయడంతో పాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా ఎన్నికల్లో ప్రకటించిన పథకాలు అమలు చేస్తున్నారన్నారు. భారతదేశం మొత్తం మీద ఇంత భారీ ఎత్తున పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజలందరికీ జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని సగటున ప్రతి కుటుంబానికి వివిధ పథకాల ద్వారా రూ.లక్ష నుంచి రూ.మూడు లక్షల వరకూ లబ్ధి చేకూరుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు మరలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని పథకాలను పొందగలుగుతారన్నారు. గత పాలనలో అరకొరగా వచ్చే ప్రభుత్వ పథకాలు సైతం జన్మభూమి కమిటీ సిఫారసుల మేరకు టీడీపీ కార్యకర్తలకే ఇచ్చేవారన్నారు. సామాన్యులకు న్యాయం జరగాలంటే దళారుల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. అయితే జగనన్న ప్రజాసంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలన్నీ పారదర్శకంగా అమలు చేస్తున్నారని పార్టీలు, వర్గవిభేదాలకు తావివ్వకుండా వలంటీర్ల ద్వారా అర్హులైన లబ్ధిదారులందరికీ నేరుగా అందించారన్నారు.

జగన్ ప్రభుత్వంలోనే నిజమైన అభివృద్ధి

పట్టణంలో జోరుగా ఎన్నికల ప్రచారం



పట్టణంలో ప్రచారంలో పాల్గొన్న సూర్యప్రకాశ్ సతీమణి దివ్యశ్రీ తదితరులు

రామచంద్రపురం: గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిజమైన అభివృద్ధిని చేసిందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ సతీమణి దివ్యశ్రీ, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు పేర్కొన్నారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని శనివారం జోరుగా నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తూ తిరిగి ఇవే పథకాలు రావాలంటే జగన్ సీఎం కావాలని చెప్పారు. ఇంటి ముందుకే పథకాలు అందుతున్న తీరును వివరిస్తూ సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రావాలని దీనికోసం ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సూర్యప్రకాశ్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలు చేయలేని హామీలను ఎన్నికల సమయంలో గుప్పిస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు మరో సారి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారన్నారు. ఏదయితే చెప్పారో అదే అమలు చేసి చూపించిన నాయకుడు జగన్ అని అన్నారు. గతంలో మాదిరిగానే ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలను మరింతగా పెంచి అమలు చేస్తామని మేనిఫెస్టోలో సీఎం జగన్ ప్రకటించారని దీనిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు కోలమూరి శివాజీ, చింతపల్లి నాగేశ్వరరావు, కౌన్సిలర్‌లు కోటి శ్రీకన్య, తోట అమ్మాజీ, నల్లా అంజమ్మ, కేతా సుజాత, కేతా శ్రీను పట్టణంలోని పార్టీ నేతలు ప్రజా ప్రతినిదులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని వైఎస్సార్ సీపీ నేతలు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, గృహసారథుల నేతృత్వంలో శనివారం ఇంటింటా ప్రచారం చేశారు. శాంతినగర్, స్టీల్‌విల్‌పేట, 11వ వార్డు, శాంతినగర్, జల్లివారిపేట, ప్రధాన రహదారి, బ్రాడీపేట, తోటవారి వీధి, వాడపల్లి వారి వీధి, సాయినగర్, ద్రాక్షారామ రోడ్డు కేతా వారి పేట తదితర ప్రాంతాలలో ఇంటింటా ప్రచారం చేస్తూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన లబ్ధిని వివరిస్తూ సీఎం జగన్‌ని ఆశీర్వదించాలని, పిల్లి సూర్యప్రకాశ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

అంగరలో టీడీపీ ఎన్నికల ప్రచారం

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర, పడమర ఖండ్రిక గ్రామాల్లో టీడీపీ మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఆయనకు మద్దతుగా జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వేగుళ్ళ లీలాకృష్ణ ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మరంగా వరి కోతలు



శివలలో వరికోత యంత్రంతో ధాన్యం సేకరిస్తున్న దృశ్యం

కె.గంగవరం: మండల వ్యాప్తంగా వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ముందుగా పంట వేసుకున్న రైతులు ఎండలు కాయడంతో నేల ఆరుదల ఉన్న పంట పొలాల్లోని వరిని భద్రం చేసే పనిలో పడ్డారు. ఒకవైపు ఎంత తీవ్రతకు కూలీలు పనులకు రాకపోవడంతో యంత్రాల ద్వారా వరి కోతలు కోయిస్తున్నారు. నేల ఇంకా ఆరని పంట పొలాల రైతులు కూలీలను బుజ్జగించి కూలీ రేట్లు పెంచి మరి వరి కోత కోయిస్తున్నారు. మరో రెండు, మూడు వారాలు వాతావరణం అనుకూలిస్తే ధాన్యం అమ్మకాలు పూర్తవుతాయని రైతులు ఆశతో ఉన్నారు. ఈ ఏడాది వరి అనుకున్నంత కన్నా ఎక్కువగా సాగవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. తొలకరిలో అకాల వర్షాల కారణంగా కొంత వరకు రైతులు నష్టపోయి ఆందోళన చెందారు. అయితే ప్రస్తుతం మాత్రం ఆనందంతో వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని కె.గంగవరం మండలంలో 6308 హెక్టార్లు, రూరల్‌లో 6000 హెక్టార్లు, కాజులూరు మండలంలో 7200 హెక్టార్లలో ప్రస్తుతం రైతులు వరిసాగు చేస్తున్నారు.

మాచర పాఠశాలకు రూ.50 వేల నిధి

కపిలేశ్వరపురం: మండలంలోని మాచర జెడ్పీ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన దాతలు రెండో విడతగా రూ.50 వేల శాశ్వత నిధిని సమకూర్చినట్టు హెచ్ఎం రమాదేవి శనివారం తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయుడు గొడవర్తి రాంప్రసాద్, సోదరులు సోమ సూర్యప్రకాశరావు, గంగాధర వీరప్రభాకరరావు, సోదరి జానకీరత్నలు తమ తల్లిదండ్రులు గొడవర్తి వెంకట్రావు, సుబ్బాయమ్మ దంపతుల జ్ఞాపకార్థం పాఠశాలకు నిధిని ఏర్పాటు చేశారు. గతంలో రూ.50 వేలు అందజేయగా ఆ నిధి వడ్డీ సొమ్ముతో పాఠశాలలో ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తూ వస్తున్నారు. కాగా మరో రూ.50 వేలు సమకూర్చడంతో మరింత మంది మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేయనున్నట్టు హెచ్ఎం రమాదేవి తెలిపారు. దాతలను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.